31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 05 అక్టోబర్ 2025 పేజీలు : 8

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 4 :** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలో ముఖ్య కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు.రాయికల్ మండలంలోని 14 ఎంపిటిసి స్థానాల్లో అత్యధిక మెజార్టీ సాధించి ఎంపిపి పీఠం కైవసంతో పాటు,జడ్పిటిసి సైతం కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేస్తుం దన్నారు.కార్యకర్తలు అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి

2లో

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

◆ఆటపాటలతో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు





**చురకలు ప్రతినిధి జగిత్యాల, అక్టోబర్ 4 :** జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు.తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు సాయంత్రం వేళలో గ్రామ కూడల్ల వద్ద పెట్టి వాటిచుట్టూ వలయాకరంగా చప్పట్లు కొడుతూ రామ రామ రామ ఉయ్యాలో... రామనే శ్రీరామ ఉయ్యాలో.... ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాములాయే చందమామ... అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా ఆడి పాడారు.ఉదయాన్నే లేచి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి సేకరించి తీసుకచ్చిన తంగేడు, గునుగు, బంతి, కట్ల, చామంతి, పట్టు కుచ్చులు తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పైన గౌరమ్మ ను ఉంచి దేవుడి ముందు పెట్టి మొక్కి కూడలి వద్ద ఉంచి మహిళలు ఆడిపాడి సమీపంలోని చెరువులు,వాగులు కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయి రా బతుకమ్మ.. పోయిరావమ్మ... అంటూ సాగానంపి మహిళలు ఒకరికి ఒకరు సత్తు పిండి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.ఈ సందర్బంగా జగిత్యాల రూరల్ మండలం లోని కల్లెడ గ్రామంలో సాంప్రదాయా పద్ధతిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. కల్లెడ గ్రామంలో మహిళలు యువతులు, పిల్లలు సంప్రదాయ దుస్తులతో అందంగా అలంకరణలతో అట పాటల నృత్యాలు చేస్తూ అహుతులను అల్లరింపజేశారు. అలాగే తిప్పన్నపేట, రంగపేట, వెంకట్రావుపేర్, పెంబట్ల కోనాపూరు, తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషాలతో జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా కల్లెడ గ్రామంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ రాజు వివిధ కూడలిలలో బతుకమ్మ ఘాటు వద్ద లైట్స్ ఆరెంజ్ చేసినారు. ప్రధాన కూడలి లో కచ్చిరు వద్ద కల్లెడ పి ఏ సి ఎస్ ఛైర్మెన్ సందీప్ రావు డిజే మెరక్యూర్ డిస్కో లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్లు మహేశ్వర్ రావు,అంకతి గంగాధర్, సత్యనారాయణ రావు, ఎంపిటిసిలు పరుశురాం గౌడ్, అంకతి రాజన్న, వార్డు సభ్యులు, గ్రామ కార్బార్ సురేందర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, యువతులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరత.. నిస్వార్థ నేత.. జువ్వాడి



◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 4 :** సర్పంచిగా పనిచేసినా.. సమితి అధ్యక్షుడిగా సేవలందించినా.. రాష్ట్ర మంత్రి హెూదాలో తిరిగినా.. ఆయన తుది శ్వాస విడిచే వరకు నిరాడంబరత..నిస్వార్థ నేతగా ప్రజల మనలను పొందిన దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయమన్నారు.అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని, ఆశయ సాధన కోసం అహర్నిశలు

2లో

### కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి...

## రేవంత్ పాలనలో అదోగతి...

◆కల్వల ప్రాజెక్ట్ పూర్తి చేయకుంటే ఆందోళన తప్పదు

◆వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

◆హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 04 :** తెలంగాణ రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఎగనామం పెట్టి రైతులను నడిరోడ్డుపై నిలబెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.శనివారం వీణవంక లోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించకుండా రైతులను రోజుల తరబడి యూరియా కేంద్రాల ముందు నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. రైతుల విషయంలో మరి దారుణంగా తయారైందని 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు రైతు బీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు.బోనస్ విషయంలో కూడా ఇప్పటివరకు రైతులకు అందిం చని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో

2లో

### మత్తు పదార్థాల అనర్థాలపై

## విస్తృత ప్రచారం చేయండి

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 4 :** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరు వరకు విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాల పై మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. అక్టోబర్ నెలాఖరు వరకు జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించాలని అన్నారు.పోలీస్, ఎక్సైజ్, డిఆర్డిఓ,మెప్మా,విద్య,మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, తదితర శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయాలని

2లో

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**మొదటి పేజీ తరువాయి...**రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, చింతలపల్లి గంగారెడ్డి,తలారి రాజేష్,కోడిపెల్లి ఆంజనేయులు,బొడ్గం అంజిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్, సంతోష్, రాజేందర్ సాగర్,రామ్ రెడ్డి,తిరుపతి, రమేష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరత.. నిస్వార్థ నేత.. జువ్వాడి

**మొదటి పేజీ తరువాయి...**కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన రాజకీయ దిగ్గజాలతో ఆయన కదం పదం కలిపారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,షాకీర్, బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్, మున్ను, రాజారెడ్డి,చింతలపల్లి గంగారెడ్డి, తలారి రాజేష్,కోడిపెల్లి ఆంజనేయులు, బొడ్గం అంజిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్,నరేష్,సాయి, సంతోష్, రాజేందర్ సాగర్, రామ్ రెడ్డి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయండి

**మొదటి పేజీ తరువాయి...**తెలిపారు.ముఖ్యంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, మెడికల్ కళాశాలల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.మాదకద్రవ్య వ్యతిరేక సందేశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్య రహిత భారత్ గురించి యువతకు వివరించేలా డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించి మాదకద్రవ్యాల అనర్థాలపై ప్రజలకు సందేశం ఇవ్వాలని సూచించారు. సామూహిక ప్రతిజ్ఞ చేయించాలని, ప్రతిజ్ఞను సూచించే ఆన్లైన్ క్యూఆర్ కోడ్ ను జనసందోహం ఉన్నచోటట్ల ప్రదర్శించాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞకు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, నాకార్డ్ విభాగం సిఐ పుల్లయ్య, డిసిపిఓ ఫర్వీన్, సిడిపిఓ సబిత, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, ఎస్సై పాషా, నషా ముక్త్ భారత్ కమిటీ మెంబర్లు కేశవరెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

## ఓట్ చోరీపై సంతకాల సేకరణ

**-నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 4 :** ఈ నెల 17 వరకు ఓట్ చోరీ రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ జరుగుతుందని నగరంలోని అన్ని డివిజన్లలో డివిజన్ కు కనీసం వందకు తగ్గకుండా సంతకాలు చేపడుతామని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లో కూడా చాలా ప్రాంతాలలో ఓట్ చోరీ జరుగుతుందని మొన్న పాదయాత్రలో పీసీసీ అధ్యక్షుడికి ఆధారాలతో చూపించామని అన్ని డివిజన్లలో దొంగ ఓట్లను వెలికి తీస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఇందిరా చౌక్ వద్ద 60 వ డివిజన్ నుండి ప్రారంభిస్తున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ నెల 17 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసి పిసిసి కి పంపిస్తామని ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొంటారని నరేందర్ రెడ్డి తెలిపారు.

## మంత్రి ఆశీర్వదిస్తే జడ్పిటిసిగా పరిధిలో నిలుస్తా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీర్వదిస్తే తాను బరిలో నిలుస్తానని జూలపల్లి మాజీ సర్పంచ్ వై నాలా అనిత రాజు అన్నారు.తమ కుటుంబం రాజకీయ కుటుంబమని తాను గతంలో సర్పంచిగా చేసిన అనుభవం ఉందని తన భర్త అయిన వైరాల రాజు గతంలో ఉప సర్పంచ్ గా ప్రస్తుతం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంపై రాష్ట్ర మంత్రివర్యుల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్తానని ఆమె పేర్కొన్నారు. మండలంలో తన భర్త కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చేసి సుపరిచితుడుగా ఉన్నాడని ఆయన పరిచయాలతో పాటు తనను సర్పంచ్గా ఉన్న సమయంలో ఉమ్మడి కమాన్ పూర్ ప్రజలతో పరిచయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కమాన్ పూర్ మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరితో తనకు పరిచయాలు ఉన్నాయని తనకు టికెట్ ఇస్తే తాను గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి...రేవంత్ పాలనలో అదోగతి...



**మొదటి పేజీ తరువాయి...** దూసుకు పోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అదొగతి పాలవుతుందని అన్నారు. వీణవంకకు సంబంధించిన కల్వల ప్రాజెక్టు పూర్తయితే చాలామంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని,వెంటనే కల్లోల ప్రాజెక్టు పూర్తి చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతానని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన చేసిందేమీ లేదని అన్నారు.బీజేపీ, కాంగ్రెస్‌లో ఇక్కడ రెండు వర్గాలు ఉన్నాయని,బీఆర్ఎస్‌కి ఒకే ఒక్క వర్గం ఉందని అది కేసీఆర్ వర్గమని అన్నారు. అసలు ఈ పార్టీలో పోటీచేసే అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరక్తి చెంది ఉన్నారని, ప్రజలంతా కేసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని,ఇకపై జరిగే ప్రతి ఎన్నికలోను ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే విజయం తథ్యమని అన్నారు.వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీ లోకి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి,ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి,వైస్ ఎంపీపీ లత, శ్రీనివాస్ లతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాత మహీ పతి సూర్యారావు

**-అక్టోబర్ 5... పీఠాపురం సంస్థానాధీశుల జయంతి**



**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు పిఠాపురం సంస్థాన చివరి పాలకులు. సాహిత్య చక్రవర్తి, కళా ప్రపూర్ణ, సాహిత్య పోషకులు, డాక్టర్ రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దర్ 1907-1948 పిఠాపురం సంస్థానాధీశులుగా ప్రసిద్ధులు. ఆయన 1885, అక్టోబర్, 5 న మంగాయమ్మ, రావు వేంకట మహీపతి గంగాధర రామారావు దంపతులకు జన్మించారు.ఐదు సంవత్సరాల వయసు వచ్చే సమయానికి తండ్రి మరణించగా, గంగాధర రామారావు దత్తపుత్రుడు వారసుడు కాడని,రాజ్యాధికారం తనదే అని కోర్టుకు ఎక్కాడు.ఈ వ్యాజ్యం ఎక్కువ రోజులు నడిచి చివరకు విజయలక్ష్మి ఆయననే వరించింది. ఈ వ్యాజ్యం కోర్టులో ఉన్నంతకాలం, అనంతరం ఆయన మైనారిటీ తీరేవరకు ఈ సంస్థానం కోర్ట్ ఆఫ్ వార్డ్స్ అధీనంలో ఉంది. ఈ సమయంలో ఆయన మద్రాసు లోని న్యూయింగ్టన్ కళాశాలలో ఉండి విద్యాభ్యాసం చేశారు.ఈ సమయంలోనే సంస్కృతం, తెలుగు,కన్నడం,తమిళం,ఆంగ్ల భాషలను నేర్చుకుని ఈ ఐదు భాషలలో ఉత్తమ గ్రంథాలను పఠించారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో కవిత్వం చెప్పగలిగే నేర్పును సంపాదించారు. తర్వాత నూజివీడు సంస్థానాధిపతియైన రాజా వెంకటరంగయ్యప్పారావు ప్రథమ పుత్రిక అయిన ఆండాళమ్మను 1906, ఏప్రిల్ 2 న వివాహం చేసుకున్నారు. వంశాచా రమును బట్టి ఆండాళమ్మ అత్తింటికి వచ్చిన వెంటనే చిన్నమాంబా దేవిగా తన పేరును మార్చుకున్నారు. తర్వాత 1907,ఫిబ్రవరి19న పిఠాపురం సంస్థానపు సింహాసనాన్ని అధిష్టించారు.1948లో సంస్థానాలు, జమీందారీ వ్యవస్థ రద్దయ్యే వరకు ఇతడు పిఠాపురం మహారాజుగా వెలుగొందారు. ఆయనకు చిన్నమాంబాదేవి ద్వారా మొదట 1910లో గంగాధర రామారావు అనే పుత్రుడు జన్మించారు. తర్వాత వారికి సూర్యారావు అనే కుమారుడు,మంగయమ్మ, భావయమ్మ, సీతాదేవి,కమలాదేవి అనే కుమార్తెలు కలిగారు.అయన కుమార్తె సీతాదేవి బరోడా సంస్థానపు మహారాణి అయ్యింది. రాజా సూర్యారావు గారు 79 సంవత్సరాలు జీవించి 1964, మార్చి 6వ తేదీన మరణించారు.

ఆయన తన తండ్రిచేత స్థాపించ బడిన పిఠాపురం హైస్కూలు, కాకినాడ కాలేజీలను అమితమైన ధనం వెచ్చించి అభివృద్ధి చేసి దక్షిణ ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి విద్యాసంస్థలు మరొకటి లేదని పించారు. కాకినాడ కాలేజీని ఫస్ట్ గ్రేడ్‌గా ఉద్ధరించి ఎన్నో భవనాలను కట్టించారు. ఆ కాలేజీలో చదివే స్త్రీలకు, పేద విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పారు. అంతే కాకుండా పట్టభద్రులై విదేశాలకు వెళ్లి, ఉన్నతవిద్య పొందగోరే వారికి సంపూర్ణ ధనసహాయం చేశారు. పిఠాపురం హైస్కూలులో హరిజన విద్యార్థినీ విద్యార్థుల కోసం వసతి గృహాన్ని నెలకొల్పి దానికయ్యే వ్యయాన్ని అంతా తానే భరించారు.వారికి ప్రైవేటు టీచర్లను కూడా ఏర్పరిచి అనేకమందిని వృద్ధిలోనికి తీసుకు వచ్చారు. రాజమండ్రిలోని వీరేశలింగోన్నత పాఠశాల ఆయన పోషణతోనే నడిచింది. రఘుపతి వేంకటరత్నం నాయుడు ప్రేరణతో కాకినాడలో బ్రహ్మసమాజ ప్రార్థనా మందిరాన్ని, అనాథ శరణాల యాన్ని ఏర్పాటు చేశారు. రాణీ చిన్నమాంబాదేవి కోరికపై కాకినాడ లేడీస్ క్లబ్‌కు 40 ఎకరాల స్థలాన్ని ఇచ్చారు. రాణీ ఆధ్వర్యంలో పిఠాపురంలో ఘోషా స్కూలును నడిపారు. 1920 ప్రాంతములో విశ్వకవి రవీంద్రనాథ టాగూరు పిఠాపురం సందర్శించి నప్పుడు ఇతడు సుమారు లక్షరూపాయలు పారితోషికంగా ఇచ్చారు. ప్రాచ్య, పాశ్చాత్య విద్యలను సమదృష్టితో గౌరవించి వాటి అభివృద్ధికై ఎంతో ధనాన్ని వెచ్చించారు. ఆయన ఔదార్యము తోనే తెలుగు దేశములోని ఆనాటి ప్రతి సాహిత్య సంస్థ అభివృద్ధిని చెందింది. ఆంధ్ర భాషాభివర్ధినీ సమాజము, విజ్ఞాన చంద్రికా మండలి, ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలకు విశేషమైన ధన సహాయం చేశారు. జయంతి రామయ్య స్థాపించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తును ప్రోత్సహించి సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణానికి కారకులు అయినారు. ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిషత్తు ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి ముద్రించారు. ఆయన సాహిత్య ప్రపంచానికి చేసిన సేవ అంతా ఒక ఎత్తు, సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి, ప్రచురణకు పాటు పడటం ఒక ఎత్తు. 1911, మే 12 న జరిగిన ఆంధ్రసాహిత్య పరిషత్తు సభలో జయంతి రామయ్య పంతులు నిఘంటు నిర్మాణానికి చేసిన ప్రతిపాదన విని, ఆ నిఘంటు నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం భరించడానికి సంసిద్ధులైనారు. ఆ ప్రకటనకు సభలోని వారంతా ఆనందపడ్డారు. జయంతి రామయ్య ఆధ్వర్యంలో ప్రారంభ మైన నిఘంటువుకు "శ్రీ సూర్య రాయాంధ్ర నిఘంటువు" అని నామకరణం చేశారు. ఈ నిఘంటు నిర్మాణానికి కాశీభట్ట సుబ్బయ్య శాస్త్రి, తంజనగరము తేవప్పెరు మాళ్ళయ్య, పురాణపండ మల్లయ్య శాస్త్రి, పేరి పాపయ్య శాస్త్రి, శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రి, కూచి నరసింహం, చర్ల నారాయణ శాస్త్రి, పిశుపాటి చిదంబర శాస్త్రి, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, దర్భా సర్వేశ్వర శాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రి, ప్రయాగ వేంకట రామ శాస్త్రి, అమలాపురపు విశ్వేశ్వర శాస్త్రి, బులుసు వేంకటేశ్వర్లు, చిలుకూరి వీరభద్ర శాస్త్రి, దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, మధునాపంతుల సత్య నారాయణ శాస్త్రి, చెఱుకుపల్లి అప్పారాయ శాస్త్రి, ఇంద్రగంటి సూర్యనారాయణ శాస్త్రి, చిలుకూరి విశ్వనాథ శాస్త్రి, ఆకుండి వేంకట శాస్త్రి, ఓలేటి సూర్యనారాయణ శాస్త్రి, పాలెపు వెంకటరత్నం, సామవేదం శ్రీరామమూర్తి శాస్త్రి, పన్నాల వేంకటాద్రిభట్ట శర్మ, దివాకర్ల వేంకటావధాని మొదలైన పండితులు పాటుపడ్డారు.పిఠాపుర సంస్థాన చరిత్రలో రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు కాలం స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చు. అయన సంస్థానంలో ఆస్థాన పండితులుగా శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి (తర్కశాస్త్రం), తాతా సుబ్బరాయ శాస్త్రి (వ్యాకరణం), చిలుకూరి నారాయణ శాస్త్రి, వేదుల సూర్య నారాయణ శాస్త్రి, గుదిమెళ్ల వేంకట రంగాచార్యులు (విశిష్టాద్వైతము ), వడలి లక్ష్మీనారాయణ శాస్త్రి (వేదం), దెందుకూరి నరసింహ శాస్త్రి (వేదాంతం ), తుమురాడ సంగమేశ్వర శాస్త్రి (సంగీతం) మొదలైన దిగ్దంతులు ఉండేవారు. ఈ పండితుల సహకారంతో ప్రతియేటా పీఠికాపుర సంస్థాన విద్వత్పరీక్షల పేరుతో విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో శాస్త్ర పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన వారిని కానుకలతో సత్కరించేవారు. ప్రబంధ రచనలో కూడా పోటీలు నిర్వహించేవారు. ఆనాటి సుప్రసిద్ధ పండితులు ఎందరో ఈ పరీక్షలలో బహూకృతులైనవారే. పానుగంటి లక్ష్మీనరసింహారావు, వేంకట రామకృష్ణ కవులు అయన ఆస్థాన కవులుగా ఉన్నారు. వీరు కాక చిలకమర్తి లక్ష్మీనరసింహం, కందుకూరి వీరేశలింగం, టేకుమళ్ళ అచ్యుతరావు, దేవగుప్తాపు భరద్వాజము, పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి, వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రి, శొంఠి భద్రాద్రి రామ శాస్త్రి, వేంకట పార్వతీశ కవులు, దాసరి లక్ష్మణకవి,వేదుల రామచంద్ర కీర్తి, శ్రీరాం వీరబ్రహ్మకవి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, కూచి నరసింహము, నడకుదుటి వీరరాజు మొదలైన ఎందరో కవులు ఆయన చేత సన్మాన సత్కారాలను అందు కున్నారు. 1929, జనవరి 29 న మద్రాసు గవర్నరు వెల్లింగ్‌టన్ ప్రభువు "మహారాజా", అనే బిరుదును ఇచ్చి గౌరవించారు. 1938, అక్టోబరు 1 వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు గౌరవ డి.లిట్. పట్టాను ప్రదానం చేశారు.1953లో ఆంధ్ర విశ్వవిద్యాల యం వారు కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించారు.

# స్వదేశీ స్వావలంబనతోనే దేశాభివృద్ధి

**-ఇబ్రహీంపట్నంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్రం సహ సద్భవన ప్రముఖ్ గోనె భూమయ్య**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (04) :** స్వదేశీ,స్వావలంబన తోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని తెలంగాణ రాష్ట్రం సహ సద్భవన ప్రముఖ్ గోనె భూమయ్య అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోనె భుమయ్య మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ వందేళ్లుగా రాజ్యాంగ బద్దంగా ఈ దేశ అభ్యున్నతి కొరకు పనిచేస్తుందని చెప్పారు.ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి,హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు.దేశవ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్‌ను ప్రజలకు చేరువ చేసిందన్నారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తం గా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొంది స్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించ బడాలని అన్నారు.ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని వాక్యనించారు.ఈకార్యక్రమంలోముఖ్య అతిథి నల్ల రమేష్ రెడ్డి,శాఖ కార్యవాహ మట్టెల రాంకుమార్, ఉప మండల ప్రముఖ్ సూర సతీష్,బాయి లింగరెడ్డి, సుంచూ రణదీర్,నాంపల్లి రమేష్, రాపెల్లి సురేష్, బత్తుల శ్రీనివాస్ స్వయంసేవక్ సంఘ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఆ..ఇంటా...ఉద్యోగాల పంట

**-ప్రతిభకు అడ్డు రాని పేదరికం**
**-ఏడు ఉద్యోగాలు సాధించిన యువకుడు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (04) :** ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు ఉద్యోగాలు సాధించి తన సత్తాను చాటాడు ఓ నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు.చదువు,ప్రతిభకు పేదరికం అడ్డు కాదు..సాధించాలనే తపన, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమేనని నిరూపించాడు. అతను పోటీ పరీక్షల్లో చాటుతున్న ప్రతిభకు ఉద్యోగాలు దాసోహం అవుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు...అతిశయోక్తి అంత కన్నాకాదు...జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్ర నికి చెందిన పెంతల రాజరెడ్డి-రాజవ్వ దంపతులకు ఇద్దరు కొడుకులు సంతానం.తండ్రి వ్యవసాయ కూలీ గా,తల్లి బీడికార్మికురాలిగా పని చేస్తు ఇద్దరి కుమారులను చదివిస్తున్నారు. పెద్ద కొడుకునరేష్ (30),రెండో కొడుకు లింగం (29)లు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల లో ఒకటి నుంచి పదోతరగతి వరకు జిల్లా పరిషత్ పాఠశాలలో ,ఇంటర్ మిడియట్ ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలో చదివారు. నరేష్ నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి లోని తెలంగాణ యునివర్సిటిలో ఎంబిఎ వరకు చదివాడు.2019 సవత్సరం లో జునియర్ పంచాయతీ కార్యదర్శి గా ,2021 సవత్సరంలో (గ్రుపు-04)లో పోలిస్‌శాఖలో జునియర్ అసిస్టెంట్ గా,2023 సవత్సరం లో ఎన్ పి డి సియల్ సంస్థ లో జునియర్ అసిస్టెంట్ గా,2024 సవత్సరంలో (గ్రుపు - 04)లో వాణిజ్య పన్నుల శాఖ లో జునియర్ అసిస్టెంట్‌గా,2025 సవత్సరంలో మార్చిలో (గ్రుపు 03,02) రెండు ఉద్యోగాలు సాందిచాడు.మొత్తం ఇప్పటి వరకు ఏడు ఉద్యోగాలను నరేష్ సాదించి యువతకు ఆదర్శంగా నిలిచాడు.ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ అర్థిక స్దితి గతులు ఎలా ఉన్నా చదువులో రాణించి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా కృషి చేస్తే తప్పకుండా లక్ష్యం సాకారం అవుతుందని అన్నారు.తాను ఈ స్థాయికి రావడానికి మా తల్లి దండ్రుల కష్టం, ప్రోత్సాహం ఎంతో ఉంది.

# ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

**-పాఠశాల పునఃప్రారంభం రోజే ఘటన**
**-భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 4 :** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల ఆనవాళ్లు కలకలం సృష్టించాయి.దసరా సెలవులు ముగిసి పాఠశాల పున ప్రారంభం అవుతున్న రోజునే ఈ ఘటన చోటు చేసుకోవడంతో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు. పాఠశాలకు వచ్చిన సిబ్బంది వరండాలో ముగ్గులు వేసి పసుపు, కుంకుమ చల్లి దీపం వెలిగించి పూజ చేసినట్లు గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు విషయం తెలియజేయడంతో వాటిని శుభ్రం చేయించారు. కాగా గతంలో కూడా ఇదే తరహాలో గుర్తు తెలియని వ్యక్తులు పావురాన్ని చంపి స్కూల్లోని గంటకు వేలాడదీసినట్లు స్థానికులు చెప్తున్నారు. పాఠశాలకు కాంపౌండ్ లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పోషకుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటివి ఘటనలు మరోసారి చోటు చేసుకోకుండా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని పాఠశాల పోషకులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ప్రభుత్వ కార్యాలయాలతో పాటు జనంతో రద్దీగా ఉండే ధరూర్ క్యాంపులో ఎవరిని భయంబ్రాంతులకు కురిచేసేందుకు క్షుద్ర పూజలకు పాల్పడిన ఘటన చర్చనీయాంశంగా మారింది.



## బతుకమ్మ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన ఎంపీడీవో



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామాలలో శనివారం పెద్ద బతుకమ్మ పండుగకు ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం నిమజ్జన ప్రదేశాలను పరిశీలించారు.చెరువులు,కాలువల వద్ద బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాట్లకు తగినంత వెలుతురు ఉండే విధంగా లైట్లు ఏర్పాటు చేయడం ,మహిళలందరూ ప్రశాంతమైన వాతావరణంలోనిమజ్జనం,బతుకమ్మ అటలను అడేవిదంగా రోడ్లను మైదానాలను పిచ్చి మొక్కలు లేకుండా చెత్తాచెదారం లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించడంతో మండలంలోని అన్ని గ్రామాలలో తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## జువ్వాడి రత్నకర్‌రావు జయంతి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం తో పాటు డబ్బా గ్రామంలో శనివారం స్వర్గీయ మాజీ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించారు.ఈ సందర్భంగా జువ్వాడి రత్నకర్ రావు చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధి లో రత్నకర్ రావు పాత్ర ను కాంగ్రెస్ శ్రేణులు కొనియాడారు.నివాళులు అర్పించిన వారిలో పార్టీ నాయకులు, జువ్వాడి అభిమానులు తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



**చురకలు విలేకరి, మల్యాల, అక్టోబర్ 4 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి శ్రేణులు సత్తా చాటాలని జడ్పిటిసి ప్రభారి పాదం శివరాజ్ అన్నారు. శనివారం మల్యాల మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం అధ్యక్షతన బిజెపి శ్రేణులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హజరైన జడ్పిటిసి ప్రభారి పాదం శివరాజ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలకు వివరించాలని సూచించారు. ముత్యాల మండలంలో అత్యధిక ఎంపిటిసి స్థానాలకు గెలుచుకొని ఎంపిపి కైవసం చేసుకుంటుందన్నారు. జడ్పిటిసి స్థానాన్ని సైతం బిజెపి అభ్యర్థి గెలుచుకోవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ సంగని రవి కొడదెల రాజన్న బొట్ల ప్రసాద్ కేల్లేటి రమేష్, సామ మహిపాల్, కట్కం లజీ, అవదుర్తి రమ, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఆశావహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతి మరువని మహానేత జువ్వాడి రత్నాకర్‌రావు

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 4 :** తెలుగు జాతి మరువలేని మహానేత, స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. 98వ జయంతి సందర్భంగా కోరుట్లలో ఘనంగా జయంతి సభ నిర్వహించారు.. కోరుట్ల పశువైద్య కళాశాల ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రత్నాకర్ రావు నిస్వార్థ రాజకీయానికి ప్రతీక అని బుగ్గారం నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని కోరుట్ల పట్టణంలో ఇంతవరకు ఎవరూ చేయని అభివృద్ధి చేశారు అని క్రమశిక్షణ, నిబద్ధతకు ఆయన మారుపేరు అని అన్నారు.తరువాత మునిసిపల్ కార్యాలయంలో పారిశుధ్య



కార్మికులు, ప్రజలకు అన్నసంతర్పణ నిర్వహించారు.కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ 1998 మెట్ పల్లి ఉపఎన్నికల్లో రత్నాకర్ రావు కథలపూర్ మండల ఇన్చార్జిగా అహర్నిశలు శ్రమించి అత్యధిక మెజారిటీ తెచ్చారని,ఆ సమయంలో తాను వారి క్రమశిక్షణను దగ్గరనుండి చూశాన ని ఉదయం ఎనిమిదిన్నరకు పార్టీ కార్యాలయానికి హాజరై రాత్రి పదిన్నర వరకు పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో మమేకమై పనిచేసేవారని అన్నారు. తమ తల్లి స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క జువ్వాడి రత్నాకర్ రావులో ఉన్న ఆత్మీయత గురించి తరచుగా చెప్పేవారని అన్నారు. ఆయన క్రమశిక్షణను తన కళ్లారా చూశానని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, స్థానిక నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, మాజీ చైర్మన్లు, బీసీ సెల్ నాయకులు, కమ్యూనిస్టు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఆకతాయిల విధ్వంసం

## -పాఠశాలలోని నల్లాలు, బోర్, లైట్లు, బెంచీలు ధ్వంసం చేసిన వైనం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 4 :** జగిత్యాల రూరల్ మండలం లోని పోలాస గ్రామంలో గల ప్రభుత్వ ఉర్దూమీడియం పాఠశాలలో ఆకతాయిలు విధ్వంసం సృష్టించారు.దసరా సెలవులు ముగియడంతో శనివారం పాఠశాల పునఃప్రారంభం కాగా ఉపాధ్యాయులు,విద్యార్థులు పాఠశాలకు రాగా అక్కడి పరిస్థితిని చూసి నివ్వెరపోయారు.దసరా సెలవుల సందర్భంగా పాఠశాల మూసి ఉండగా గుర్తు తెలియని ఆకతాయిలు పాఠశాలలోకి ప్రవేశించి తరగతి గదుల్లోని లైట్లు పగుల గొట్టి, ఫ్యాన్లు నిరగగొట్టి, నాష్ ఏరియాలోని నల్లాలను సైతం విరగగొట్టి, బోర్వెల్ వైర్లను తెంపివేసి పాఠశాలలో విధ్వంసం సృష్టించారు. దీంతో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు.

# వ్యక్తి ఆత్మహత్య



**చురకలు విలేకరి, బీర్పూర్, అక్టోబర్ 4 :** బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన మాటేటి చంద్రశేఖర్(42) అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చంద్రశేఖర్ గ్రామంలో మీసేవా కేంద్రం నిర్వహిస్తూ జీవనం సాగిస్తుండేవాడని, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, తరుచుగా ఫిట్స్ రావడంతో జీవితం విరక్తి చెంది తన పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఇంటి నుండి పొలం వద్దకు వెళ్లిన తన భర్త తిరిగి రాకపోవడంతో, ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో మృతుని భార్య వసంత పొలం వద్దకు వెళ్లి చూడగా చంద్రశేఖర్ పురుగుల మందు తాగినట్లు గమనించి అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు.శనివారం కరీంనగర్లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చంద్రశేఖర్ మృతి చెందాడు. మృతుని భార్య వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్పూర్ ఎస్ రాజు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి


## -టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**చురకలు విలేకరి, కోరుట్ల, అక్టోబర్ 4 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు.కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో శనివారం మండల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలోని ప్రతి గ్రామంలో ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకో వాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడిన తర్వాత బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజలకు వరంగా మారాయని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ సంక్షేమం,అభివృద్ధి దిశలో విఫలమైందని ఆరోపించారు.నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ ముందుం టుందని ఆయన చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కొంత రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంతెన గంగానర్సయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శీలం వేణుగోపాల్, మాజీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిషన్ సెల్ మండల అధ్యక్షులు బొల్లే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు రత్నాకర్ రావు జయంతి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 04 :** కీర్తిశేషులు,మాజీ మంత్రివర్యులు , గొప్ప మార్గదర్శి, కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి పితామహుడు జువ్వడి రత్నాకర్ రావు 98వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఫిషరీస్ అధ్యక్షుడు ఈట్యల రాజేందర్ మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు.ఆయన చేసిన సేవలు, ప్రజాభివృద్ధి కోసం వేసిన పునాది ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి బ్రదర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు




**చురకలు విలేకరి,మెట్‌పల్లి, అక్టోబర్ 4 :** మెట్‌పల్లి పట్టణంలో శనివారంబతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాయలంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు సతీమణి సరోజన మహిళలతో కలసి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ మార్గమే దేశాన్ని

# సమాజాన్ని కాపాడుతుంది



**చురకలు విలేకరి,మల్లాపూర్, అక్టోబర్ 4 :** ధర్మ మార్గమే దేశాన్ని సమాజాన్ని కాపాడుతుందని, వ్యక్తి దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని వక్త తపస్ జిల్లా సంఘటన కార్యదర్శి గుర్రాల ప్రేమ్ కుమార్ అన్నారు.ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల ను మండలంలోని చిట్టాపూర్ గ్రామం లో ఘనంగా నిర్వమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా దేశాన్ని కాపాడడానికి ప్రతి పౌరుడు ముందుం డాలని, ప్రకృతిని కాపాడుతూ ప్రజలకు దేశానికి నిస్వార్థంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచం అనుసరి స్తున్న విదానాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్రాజు, సత్యం, జనార్ధన్, నవీన్, నరేందర్, గణేష్, నాగ శ్రీనివాస్, భాస్కర్, మహేష్, వినోద్, జీవన్, రాజు, నందు, మనోహర్ తదితరులున్నారు.

# కాన్షిరామ్ వర్ధంతి వేడుకలకు తరలి రండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** ఈనెల 9న జరిగే కాంక్షలు వర్ధంతి వేడుకలకు తరలి రావాలి అని బిఎస్పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ఇరుకుల్ల రాజనర్సయ్య కోరారు.భారత సామాజిక శాస్త్రవేత్త ఆశాజ్యోతి, బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం 9 వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9 న పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని బీఎస్పీ జిల్లా ఇంచార్జీ వరికిల్ల మల్లేష్ ,జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య తెలిపారు ఈరోజు పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ బహుజనులను రాజకీయ చైతన్యంచేసి రాజకీయ అధికారం వైపు నడిపి ఉత్తరప్రదేశ్ లో బీఎస్పీని అధికారం లోకితెచ్చి అట్టడుగు వర్గాల మహిళ కుమారి మాయావతిని ముఖ్యమంత్రిని చేసి భారత రాజకీయ యుద్ధభూమిలో ఓట్లు మావి సీట్లుమీవా అనే నినాదంతో మనువాదుల గుండెల్లో వణుకుపుట్టించి బహుజనుల ఆత్మగౌరన్నీ చాటిచెప్పిన మహనీయుడు మాన్యశ్రీ కాన్షీరాం అని గుర్తుచేశారు కావున బహుజనులకోసం జీవితాన్ని త్యాగం చేసి రాజకీయ పోరాటం చేసిన మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, బహుజనులందరు తప్పక హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు ,మంథని నియోజకవర్గ ఇంచార్జీ జనగామ రవికుమార్ రామగుండం అసెంబ్లీ ఇంఛార్జి జింక ఉదయ్ పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య ,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ పాల్గున్నారు.

# వెండి దుర్గామాత ప్రతిమ అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దంపతులు బొజ్జ సాగర్ శ్రీదేవిలు వెండి ప్రతిమను శనివారం అందజేశారు. కమాన్ పూర్ లోని సుభాష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది భక్తి శ్రద్ధలతో నిర్వహించబడే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈసారి మరింత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుంటున్నారు. పూజలు, హెూమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమ ప్రాంగణం భక్తి మయంగా మారింది. ఈ సందర్భంలో, బొజ్జ శ్రీదేవి – రాజ సాగర్ (సిద్ధార్థ ల్యాబ్) అమ్మవారి అనుగ్రహం కోరుతూ, 50 గ్రాముల వెండి అమ్మవారి ప్రతిమను లక్కీ డ్రా బహుమతిగా కమిటీ సభ్యులకు అందజేశారు. భక్తులలో ఉత్సాహం నింపే ఈ బహుమతి కార్యక్రమం విశేష ఆకర్షణగా నిలిచింది.సుభాష్ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ం "ఉత్సవాల నిర్వహణలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో విలువైనది. శ్రీదేవి దాతృత్వం భక్తి భావనకు ప్రతీకగా నిలిచింది" అని తెలిపారు. ఈ సత్కార్యానికి సుభాష్ యూత్ కమిటీ తరపున బొజ్జ శ్రీదేవి – బుజ్జా సాగర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# అందరి చూపు ఆ రెండు ఎంపీటీసీ సీట్లపైనే

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ రెండు ఎంపీటీసీ స్థానాలపైనే పలువురు గుర్రి పెడుతున్నారు. కమాన్ పూర్ ఎంపీపీ స్థానం జనరల్ కావడంతో అక్కడ డిమాండ్ పెరుగుతోంది. మండలంలోని పెంచికలపేట తో పాటు గుండారం ఎంపీటీసీ స్థానాలు ఎన్నికల్లో జనరల్ గా మారాయి. దీంతో ఎలాగైనా ఆస్థానాల్లో పోటీ చేసేందుకు వీళ్ళు ఊరుతున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు



నాయకులు పోటీ పడుతున్నారు. ఎలాగైనా ఈసారి కమాన్ మండలం లో కాంగ్రెస్ పార్టీ బాగా వేయాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నిశ్చయం తో ఉన్నారు. దీన్లో భాగంగానే శ్రీధర్ బాబు గెలుపు గుర్రాల వేటలో ఉన్నారు. కాగా గుండారం ఎంపీటీసీ సెగ్మెంట్లో గుండారం,రాజాపూర్, పేరా పల్లి, గొల్లపల్లి గ్రామాలు ఉన్నాయి. అలాగే పెంచికలపేట గ్రామ ఎంపిటిసి సెగ్మెంట్లో పెంచికలపేట, నాగారం,లింగాల,గ్రామాలు ఉన్నాయి. మంత్రి దీవెన కొరకు పలువురు నాయకులు ఇప్పటినుండే ప్రయత్నాలు కొనసాగి స్తున్నారు. ఈ రెండు స్థానాలు జనరల్ తో పాటు మరో ఐదు స్థానాలు బీసీ ఎస్సీలకు కేటాయించారు. ఇక్కడి నుండి గెలిచినవారు కూడా ఎంపీపీ అవకా శాలు ఉన్నాయి.మంత్రి సూర్య బాబు బలమైన మరియు బల్బుబట్టి గల వ్యక్తులను నిలబెట్టి కమాన్ పూర్ ఎంపీపీ స్థానం కైవసం చేసుకొని హస్తగతం చేసుకోవాలని చూస్తున్నారు. ఈనెల 8 తరువాత ఎన్నికలు సజావుగా సాగేనా వాయిదా పడిన తెలియాల్సి ఉంది.

# మేనేజర్ పదవి బాధ్యతలను స్వీకరించిన పెంచలయ్య

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :**

అడ్రియాల లాంగ్ వాల్ గని నూతన కాలరీ మేనేజర్ గా హస్తి పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్‌గా కటకం కమలాకర్ శని వారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన ఇద్దరు అధికారులను పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ప్రాజెక్ట్ అభివృద్ధికి వారి అనుభవం ఎంతో ఉపయోగపడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురామ్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## నేడు మెగా సమ్మేళనం అలైబలై....



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** బసంత్ నగర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అలా ఇబలై ఆదివారం బసంత్ నగర్ జీడి నగర్ లోని జిఎం గార్డెన్లో నిర్వహించనున్నారు. 1984 నుండి 94 వరకు పదవ తరగతి చదివిన విద్యార్థు లందరూ ఒకే చోట కలుసుకోవడం..ఉందని.. గత సంవత్సరం దాదాపు 450 మంది గురువులను గౌరవించుకొని మొదటిసారి అక్టోబర్ 20న కలవడం జరిగింది.. మొదటి వార్షికోత్సవ సభను ఈసారి అక్టోబర్ 5న జిఎం గార్డెన్ లో ఏర్పాటు చేసుకున్నారు.విదేశాల్లో వివిధ రాష్ట్రాల్లో వ్యాపారడైక్య ఉద్యోగరీత్యా ఉన్న అందరిని కలుసుకో బోయమందుసంతోషంగా ఉందని అలోమ్ని కన్వీనర్ డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య అన్నారు.ట్రెజరర్ తాటిపాముల రమేష్ కేష్టి శంకర్ రేండ్ల శ్రీనివాస్.. దాడి మహేష్.. ఫస్యుద్దీన్,కలవల రామస్వామి,ఎల్లన్న,రాజన్న,దాసరి శంకర్,బుర్ర తిరుపతి,ముక్కెర నారాయణ.. తదితరులు సమావేశ ఏర్పాట్ల బాధ్యతలను తీసుకున్నారు.

## ఘనంగా అమ్మవారి శోభయాత్ర



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్‌కు చెందిన దుర్గామాత యొక్క నిమజ్జన శోభాయాత్ర శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. బాపూజీ నగర్ వద్ద తోట వీరయ్య తోట రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. రోజుకో రూపంలో అమ్మవారు దర్శనవివ్వగా తొమ్మిది రోజులు భారీ ఎత్తున పూజలు నిర్వహించి నిమజ్జనానికి శోభయాత్ర తో తరలి వెళ్లారు. ప్రత్యేక వాహనాని అలంకరించి బాపూజీ నగర్ గుండారం రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో అమ్మవారిని భాజా భజంత్రీలు నడుమ ఊరేగించారు. మహిళలు భారీ ఎత్తున కోలాటాలు నిర్వహించారు. అనంతరం మంథనిలోని గోదావరిలో దుర్గాదేవిని నిమజ్జనం చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ సుభాష్ గౌడ్‌కు నివాళులు



**చురకలు ప్రతినిధి, హనుమకొండ అక్టోబర్ 04 :** హనమకొండ సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ గౌడ్ ప్రథమ వర్ధంతి బీమారం సదానందకాలనీ లోని డివిఆర్ గార్డెన్ లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సుభాష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఆదర్శ కాలేజ్ అధినేత బూర విద్యాసాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మార్క విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ లు బిఆర్ లెనిన్, చిలుముల సుధాకర్, తడక రాజ్ నారాయణ, గడ్డం కేశ మూర్తి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పొగాకుల అశోక్, దొంతు నవీన్, వేణు, మచ్చిక అరుణ్, యాకన్న, సుభాష్, శ్రీనివాస్, జితేందర్, తిరుపతి, పవన్, ఆదర్శ్, రమేష్, అడ్వకేట్ బత్తిని రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ పదవికి కాంగ్రెస్ పార్టీ తరపున నలుగురు అభ్యర్థులు

**-13 ఎంపీటీసీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తరపున 50 మంది పోటీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 04 :** మహిళా జనరల్‌కు కేటాయించిన ఎల్లారెడ్డిపేట మండల జడ్పీటీసీ పదవికి కాంగ్రెస్ పార్టీ తరపున నలుగురు అభ్యర్థులు సద్ది నిర్మల లక్ష్మారెడ్డి, నేవూరి మమతా వెంకట్రెడ్డి, గూడ నిత్యా విజయ్ రెడ్డి, మర్రి మంజుల శ్రీనివాస్ రెడ్డిలు పోటీ పడుతుండగా 13 ఎంపీటీసీ స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారం గా కాంగ్రెస్ పార్టీ తరపున 50 మంది పోటీలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు పేర్కొన్నారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పిటిసి పదవికి కేటాయించిన మహిళ జనరల్ స్థానం నుండి పోటి పడే ఆశావాదుల పేర్ల నమోదుతో పాటు ఎల్లారెడ్డిపేట బీసీ జనరల్‌కు కేటాయించిన ఎంపీటీసీ 2 నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందారి బాల్ రెడ్డి, పుల్లయ్యగారి తిరుపతిగౌడ్,శ్రీనివాస్ గౌడ్,ఏఎంసి డైరెక్టర్ మెండె శ్రీనివాస్, బుచ్చి లింగి సంతోష్‌గౌడ్,యాదవ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లతో పాటు మరో 1 2 ఎంపీటీసీ స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారంగా ఒక్క ఎంపీటీసీ స్థానము నుంచి ముగ్గురు చొప్పున ఆశావాదుల పేర్లు నమోదు చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించి నట్లు వారు తెలిపారు.సమీక్ష సమావేశం లో నమోదు చేసుకున్న ఆశావాదుల జాబితాను సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ద్వారా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి పంపినట్లు, వారు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్రెడ్డి,రేవంత్ రెడ్డి మిత్ర మండలి అధ్యక్షులు గూడా విజయ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఎవరికి పార్టీ అధిష్టాన వర్గం టికెట్టు ఇచ్చిన అది తమకు ఇచ్చిన టికెట్‌గా భావించి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ తన గెలుపుగా భావించి ప్రజాబలంతో జెడ్పిటిసి పదవితో పాటు 13 ఎంపీటీసీ పదవులలో మెజారిటీ సీట్లను గెలుసుకొని ఎల్లారెడ్డిపేట మండల ప్రజా పరిషత్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెళ్లి ఓటర్లకు తెలియజేసి ఓట్లను అభ్యర్థించాలని వారు కోరారు.ఈ సమీక్ష సమావేశంలో మండలంలోని వివిధ గ్రామశాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వుడు స్థానాలపై ఈనెల 8వ తేదీన కోర్టు వెలువరిచే తీర్పు కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సబండ వర్గాల ప్రజలు ఉత్కంఠంగా ఎదురి చూస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లి కూతురు మృతి

**-తండ్రి మరో కూతురికి తీవ్ర గాయాలు**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 04 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఒకే కుటుంబాన్ని క్షణాల్లో చిదిమేసింది.ఒక తల్లి ఆమె ఒడిలో ఉన్న చిన్నారి క్షణాల్లో ప్రాణాలు కోల్పోయారు.తండ్రి, మరో కుమార్తె ప్రాణాల కోసం పోరాడుతున్నారు. బెజ్జంకి మండలం దేవక్కపల్లి స్టేజీ సాధారణంగా ప్రశాంతంగా ఉండే ఈ ప్రదేశం ఒక్కసారిగా క్షణాల్లో విషాదంతో నిండిపోయింది.ఆగి ఉన్న బైకును ఢీకొట్టిన వేగంగా వస్తున్న డీసీఎం వ్యాన్ ఒక్క క్షణంలోనే రెండు అమాయక ప్రాణాలను కబళించింది. మృతులు కరీంనగర్ మండలం బొమ్మకల్ ప్రాంతానికి చెందిన వీణరాణి (30) మూడేళ్ల కుమార్తె మనస్విని. వీణరాణి తన కూతురిని ఒడిలో ఉంచుకొని సీతాఫలాలు కొనబోతున్న క్షణంలోనే వేగం ప్రాణాలను చీల్చేసింది. కుటుంబ పెద్ద కుమార్, మరో చిన్నారి యాసేస్విని తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కొహెడ మండలం వింజంపల్లి గ్రామానికి పండక్కి వెళ్లి తిరిగి వస్తున్న ఈ కుటుంబం దేవక్కపల్లి వద్ద కాసేపు సీతాఫలాలు కొనడానికి బైక్ ఆపింది.ఆ క్షణమే హైదరాబాదు వైపు నుంచి వేగంగా వస్తున్న డీసీఎం హార్వెస్టర్‌ను ఢీకొట్టి అదుపుతప్పి పక్కనే ఉన్న ఈ కుటుంబాన్ని చీల్చివేసినట్లు తెలిపారు. స్థానికులు ఘోర దృశ్యం చూడలేక పోయామని తల్లి, కూతురు ప్రాణాలు కోల్పోయిన క్షణాల్లో అక్కడున్న ప్రతి ఒక్కరి కళ్లలో నీరు తెప్పించిందని. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ వల్ల రెండు అమూల్యమైన ప్రాణాలు పోయాయాని కన్నీటి పర్వంతామ య్యారు.ఒక తల్లి తన చిన్నారిని ఒడిలో ఉంచుకొని నవ్వుతూ తిరిగి వస్తోంది. కానీ ఆ నవ్వు ఆ క్షణంలోనే నిశ్శబ్దమైంది.ఒక నిర్లక్ష్య డ్రైవరు రెండు ప్రాణాలు తీసుకున్నాడు.ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకూడదంటే వేగానికి, మద్యం మత్తుకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సివిల్స్ సాధించడమే లక్ష్యం

**-సన్మానించిన ఆర్జీ 3 జియం సుధాకర్ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 505 మార్కులతో స్టేట్ 35వ ర్యాంకు సాధించి డి.ఎస్.పి పోస్టుకు ఎంపికైన కుమారి గుడెల్లి సృజన ను శనివారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఘనంగా సన్మానించారు. రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-1 ఉపరితల గని నందు జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గుడెల్లి రాజేశం, రాణి దంపతుల కుమార్తె సృజనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పోటీపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సృజనను స్ఫూర్తిగా తీసుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, ఆకాంక్షించారు. కుమారి సృజన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం కేవలం గ్రూప్స్ పరీక్షల్లో విజయం సాధించడం ద్వారానే సాధ్యమవుతుందని, అందుకు తగిన ప్రణాళిక ప్రకారం చదివి ముందుకె ళ్లాలని, ఒక లక్ష్యం ఉన్నప్పుడు దానికి తగిన విధంగా మన ప్రాదాన్యత ను నిర్ణయిం చుకోవాలని, అప్పుడే లక్ష్యసాధన సులభం అవుతుందని, భవిష్య త్తులో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే యూపీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడమే సాధిం చడమే లక్ష్యంగా పెట్టుకు న్నానన్నారు.తండ్రి సింగరేణి ఒసిని 1 ప్రాజెక్ట్ లో విధులు నిర్వహించారు జరుగుతుంది. అదె విధంగా మండలంలోని పన్నూర్ గ్రామా నివాసి పలువురు యూనియాన్, పార్టీకి చెందిన నాయకులు అమేను అభినందించారు.కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, ఏరియా సేవా సమితి సంయుక్త కార్యదర్శి బి.అరుణ తదితరులు ఉన్నారు.

## కందుగుల "బక్కారెడ్డి బాపు" ఇకలేరు

**-అనారోగ్యంతో కన్నుమూసిన**

**హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి పడిదం బక్కారెడ్డి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ అక్టోబర్ 4 :** హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యుడు, కందుగుల గ్రామ మాజీ సర్పంచ్ పడిదం బక్కారెడ్డి శనివారం సాయంత్రం అనారోగ్యంతో కరీంనగర్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. కన్నుమూశారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులున్నారు. గతంలో సింగిల్ విండో అధ్యక్షునిగా కూడా పనిచేసారు. ఆయనకు అజాతశత్రువుగా పేరుంది. అందరితోనూ కలుపుగోలుగా ఉండేవారు. అందరూ ఆయనను బక్కారెడ్డి బాపు అని పులుచుకునేవారు. చిన్నవారిని పెద్దవారిని సౌమ్యంగా పలకరించేవారు. అయన సీనియర్ రాజకీయవేత్తగా ఉన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే కేతిరి సాయిరెడ్డితో కలిసి పనిచేసిన అయన కాంగ్రెస్ లో మాజీ ఎంపీ కెప్టెన్ తో కలిసి క్రియాశీలకంగా పనిచేసారు.తదనంతరం కెప్టెన్ తో పాటు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పలు పదవులు అయన సమర్థవంతంగా నిర్వహించారు. ఆయనకు మంచి బంధు వర్గం ఉంది.పెద్దపాపయ్యపల్లి, చిన్నపాపయ్యపల్లి కందుగుల తో పాటు పలు గ్రామాల్లో ప్రజలతో మంచి సంబంధాలున్నాయి. వివాదరహితునిగా పేరు తెచ్చుకున్నారు.బక్కారెడ్డి అంత్యక్రియలు ఆదివారం గ్రామంలో జరుగుతాయిని కుటుంబసభ్యులు తెలిపారు.

**పలువురి సంతాపం**

మాజీ జెడ్పిటిసి పడిదం బక్కారెడ్డి మృతికి పలువురు సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ.. బక్కారెడ్డి మాటమీద నిలబడే వ్యక్తి అని ప్రశంసించారు. ఆయనకు తమ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, రాజకీయాల్లో ఆదర్శంగా నిలిచారని, సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారని తమను ఎంతగానో గౌరవించేవారని ప్రశంసించారు. అయన మృతి పూడ్చలేనిది అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. బక్కా రెడ్డి మృతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. అయన తుది శ్వాస వరకు పార్టీకోసం పనిచేశారని అన్నారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్ది రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్, బి ఆర్ ఎస్ నేతలు బండ శ్రీనివాస్, ఎడవెల్లి కొండల్ రెడ్డి, ఇరుమళ్ల సురేందర్ రెడ్డి, కందుల మోహన్ రెడ్డి, చొల్లేటి కిషన్ రెడ్డి, గందె శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ నేత వడ్లూరి విజయ్ కుమార్ తదితరులు బక్కారెడ్డి మృతికి సంతాపం కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి గాయాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** తాటి చెట్టు ఎక్కి అదుపుతప్పి గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే కమాన్ పూర్ మండలం పేరా పల్లి గ్రామానికి చెందిన దూలం సంపత్ అనే గీత కార్మికుడు తమ విధుల్లో భాగంగా తాడిచెట్టు ఎక్కాడు అదుపుతప్పి క్రింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న కొందరు గీత కార్మికులు అతన్ని హుటాహుటిన పెద్దపల్లి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని సంపత్ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా అందించాలని గౌడ సంఘం నాయకులు కోరుతున్నారు.

## నూతన డీజీపీని కలిసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** నూతన డీజీపీ శివధర్ రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా డీజీపీగా నియమితులైన శివదర్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హుజురాబాద్ మున్సిపాలిటీపై దుష్ప్రచారం

**-ఖండిస్తున్న అధికారులు సిబ్బంది**
**-నిబంధనల మేరకే ఖర్చు చేసాం.. గతంలో జరిగిన ఖర్చుకు మించలేదు : కమిషనర్ కేంసారపు సమ్మయ్య**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 4 :** హుజురాబాద్ మున్సిపాలిటీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అధికారులు సిబ్బంది ఖండిస్తున్నారు. ఇటీవల దసరా బతుకమ్మ ఉత్సవాలు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగాయి. పెద్ద ఎత్తున రాజకీయ జోక్యం లేకుండా ఈ రెండు ఈవెంట్లు పెద్ద ఎత్తున సక్సెస్ అయ్యాయి. ప్రజల నుండి కూడా ఈ ఉత్సవాల ఏర్పాట్లపై ప్రశంసలు, మంచి స్పందన లభించాయి. ఎక్కడ అవినీతి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా అధికారులు సిబ్బంది వ్యవహరించారు.కార్యవర్గం లేకున్న ప్పటికీ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్ని తానై కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. దసరా నిర్వహించే ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసారు. పలు స్వచ్ఛంద సంస్థలను ఇందులో భాగస్వామ్యం చేసారు. ఎక్కడెక్కడో నివసిస్తూ.. పండగకు సొంత గ్రామమైన హుజురాబాద్ కు వచ్చిన ప్రజలు ఏర్పాట్లపై హర్షం వ్యక్తం చేయడమే కాకుండా కార్యక్రమాలను ఎంజాయ్ చేసారు. అయితే కొందరు కావాలని దసరా, బతుకమ్మ ఏర్పాట్ల విషయంలో నిధుల దుర్వినియోగం జరిగిందంటూ.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీన్ని అధికారులు సిబ్బంది తీవ్రంగా ఖండిస్తున్నారు.ఓ వ్యక్తి దసరా బతుకమ్మ ఏర్పాట్లకు రూ. 50 లక్షలు ఖర్చు చేసినట్లు పోస్టు పెట్టారు.ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా అలాంటి దుష్ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, కేవలం రూ. 22.50 లక్షలు ఖర్చయ్యాయని, ఇందుకు సంబంధించి ప్రతి ఖర్చుకు ఉన్నతాధికారుల నుండి అనుమతులు ఉన్నాయని, అలాగే, నిబంధనలు పూర్తి స్థాయిలో పాటించమని తెలిపారు. అలాగే గతంలో పాలకవర్గం ఉన్న సందర్భంలో ఎంతైతే.. ఖర్చు జరిగిందో.. అంతకు మించి ఖర్చు జరగలేదని స్పష్టం చేసారు. కాగా కొందరు కావాలని మున్సిపాలిటీ పై చేస్తున్న ప్రచారాన్ని పలువురు తీవ్రంగా ఖండిస్తున్నారు. పారదర్శకంగా వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బందిని పనిగట్టుకుని బద్నామ్ చేయడం మానుకోవాలని హితవుపలుకుతున్నారు. ఐతే.. హుజురాబాద్ మున్సిపాలిటీలో కమిషనర్ సమ్మయ్య ఇటు మున్సిపల్ పాలన, రోజువారీ పారిశుధ్యం నిర్వహణ, ఇళ్ల నిర్మాణపు అనుమతులు, ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న తీరును జీర్ణించుకోలేని కొందరు పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్నారని, ఇకనైనా.. వారు నిజాలు తెలుసుకోవాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ...

**-తీరొక పువ్వులతో బతుకమ్మలను పేర్చిన మహిళలు**
**-పల్లె పదాలతో ఆడి పాడిన మహిళలు,అంబరాన్నంటిన సంబరాలు**
**-11 రోజులు పువ్వులను దేవతగా గౌరమ్మను కొలిచిన మహిళలు**
**-ఆదివారం తెలవారు జాము వరకు సాగిన నిమజ్జనం**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (04) :** ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఆడపడుచులు అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండగ వేడుకలు శనివారం రాత్రి బతుకమ్మ వేడుకలు ప్రారంభమైయ్యి అదివారం తెలవారు జామున 4గంటల వరకు జరిగాయి.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్, తిమ్మపూర్,తిమ్మపూర్ తండ,యామాపూర్, ఫకిర్ కొండాపూర్, వేములకుర్తి,బర్దిపూర్, ములరాంపూర్,ఎర్దండి, కోమటికొండా పూర్, వర్షకొండ,డబ్బ,అమ్మకపేట్, ఇబ్రహీంపట్నం, ఎర్రపూర్, కోజన్ కోత్తుర్, కేశాపూర్ గ్రామలలో బతుకమ్మ సంబరాలు ఘణంగ జరిగాయి. ప్రతి సంవత్సరం అమావాస్యతో ప్రారంభమై 11 రోజులు ప్రకృతిలో లభించే పూలనే దేవతగా అత్యంత పవిత్రంగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తెలంగాణలోని ప్రతి పల్లె పట్టణం లలో మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో పూల వేడుకను నిర్వహిస్తారు.ప్రకృతిలో లభించే వివిధ రకాలపూలను సేకరించి అందంగా పేర్చి మహిళలు భక్తితో గౌరమ్మను నెలకొల్పి వేడుకలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బతుకమ్మలను దేవాలయాలు ,పలు కూడలిలలో ఏర్పాటుచేసి తెలంగాణ సాంస్కృతిక సాంప్రదా యాలను తెలియపరిచే పాటలు పాడుతూ వలయా కారంగా తిరుగుతూ పల్లె పదాలను వల్లే వేస్తూ వేడుకను చేపట్టారు.. బతుకమ్మ అంటేనే బ్రతుకు నిచ్చే పండుగ అని నానుడి. అలాంటి పవిత్రమైన బతుకమ్మ వేడుకలను కనుల పండుగగా మండలంలో నిర్వహించారు. ప్రతిరోజు ఒక్కో పేర్ల తో బతుకమ్మను పిలుస్తూ వివిధ రకాల పిండివంటలను నైవేద్యంగా ఒకరికొకరు వాయనంగా సమర్పిస్తారు.మహిళలు పసుపు గౌరమ్మలను వాయనంగా అందించు కొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బతుకమ్మ వేడుక అనంతరం బతుక మ్మలను స్థానికంగా ఉన్న గోదవరి నది,చెరువులు ,కుంటల లో నిమజ్జన్నం చేశారు.శోభియమానం గా నిర్వహిం చడంతో వేడుకలు ముగిసాయి. బతుకమ్మ వేడుకలకు నెలరోజుల ముందు నుండే మహిళలు వివిధ రకాల ఆభరణాలు వస్త్రాలకు అలంకరణకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ బతుకమ్మ వేడుకను తమ ఇంటి ఆడపడుచుగా భావించి భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న పండగ పల్లెల్లో జరుగుతుంది.ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ఇబ్రహీం పట్నం పోలిసులు ముందస్తు చర్యలు చెప్పట్టి మండలం లో ప్రెటోలింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు, చిన్నరులు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి జడ్పీటిసి టికెట్ నేతకాని సామాజిక వర్గానికి కేటాంచాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 4 :** పాలకుర్తి మండల జడ్పీటిసి కాంగ్రెస్ టికెట్ నేతకాని సామాజిక వర్గానికి కేటాయించాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, రాష్ట్ర ముఖ్య సలహాదారు దుర్గం నర్సయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి గోల్లే రాజమల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్, రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ శనివారం వినతిపత్రం అందజేశారు. పాలకుర్తి మండలంలో నేతకాని జనాభా అత్యధికంగా ఉందని, మా సామాజిక వర్గానికి చెందిన గోల్లే రాజ్ కుమార్ కు కాంగ్రెస్ జడ్పీటిసి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు నేతకాని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతకాని మండల నాయకులు జాడి తిరుపతి, పాయిడి సత్యనారాయణ, మంచినీళ్ల లింగయ్య, బౌతు గంగజలం, రావుల శ్రీనివాస్, ముడిమడుగుల చంద్రశేఖర్, ముడిమడుగుల శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా భూమిలోకి ప్రవేశించిన వ్యక్తిపై కేసు నమోదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన ఫిర్యాదురాలు అయిన చెరుకూరి మంజుల భర్త ఎల్లయ్య (45) ఆమె పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇచ్చిన విషయం ఏమనగా, తన గ్రామ శివారులోని హై స్కూల్ ముందు 242 గజాల భూమి కలదు. అట్టి భూములో ఫిర్యాదు దారులాలు గ్రామపంచాయతీ అనుమతితో ఇంటి నిర్మాణం పనులు ఏర్పాట్లు చేసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన చెరుకు రాజేశం తండ్రి బుచ్చయ్య అను అతడు 03/10/2005 ఉదయం 11 గంటలకు ఫిర్యాదు భూమిలోకి భూమి విషయంలో పాత కక్షలు మనసులో పెట్టుకొని అక్రమంగా చొరబడి ఇంటి నిర్మాణం చేయకూడదని నాన్న బూతులు తిడుతూ చంపుతానని బెదిరించాదని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెరుకూరి రాజేష్ పై ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లారీ దొంగతనంలో నేరస్తుడికి నాలుగు నెలల జైలు శిక్ష

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 4 :** లారీ దొంగతనం కేసులో నేరస్తుడికి నాలుగు నెలల జైలు శిక్ష, ?300 జరిమానా విధిస్తూ గౌరవనీయ కోర్టు తీర్పు చెప్పింది. కొత్తపల్లి పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేసి, నేరస్తుడిని అరెస్టు చేసి, దొంగిలించబడిన లారీని స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించారు.

**కేసు వివరాలు:**

నేర సంఖ్య (Cr.no.): 41/2025
నేరస్తుడి పేరు: సయ్యద్ అలీ
వయసు: 30 సంవత్సరాలు
నివాసం: ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుతం బావుపేటలో నివాసం.
నేరం జరిగిన తేదీ: 29.01.2025
దొంగిలించబడిన వాహనం: పిల్లల రాజుకు చెందిన లారీ (నెంబర్ AP 27.TW.0917).కొత్తపల్లి పోలీసులు దొంగిలించబడిన లారీని స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్టు చేశారు. సాక్షుల వాంగ్మూలాలను కోర్టులో సమర్పించడం ద్వారా నేరం రుజువైంది. దీని ఫలితంగా, గౌరవనీయ కోర్టు సయ్యద్ అలీకి నాలుగు నెలల జైలు శిక్ష మరియు ?300 జరిమానా విధించింది.

**ప్రశంసలు :**ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసి, నేరస్తుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ ప్రదీప్, సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్సై) సాంబమూర్తి, మరియు కోర్టు కానిస్టేబుల్ మౌనికలను పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# హుజురాబాద్‌లో కౌశిక్ "స్థానిక" గర్జన

**-అన్ని స్థానాలు గులాబీ జెండా గెలుస్తుంది**
**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జోస్యం**
**-రైతులను ఆదుకుంది కేసీఆరే**
**-హుజురాబాద్ గడ్డ.. బిఆర్ఎస్ అడ్డా...**
**-హుజురాబాద్‌లో కార్యకర్తల సమావేశంలో.. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ అక్టోబర్ 4 :** వచ్చే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి విజయాన్ని సాధించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం హుజరాబాద్ లోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా చేయాలని తపనతో రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. కెసిఆర్ రైతులను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గుండెల మీద తన్నిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతతో యూరియా కేంద్రాల ముందు,రోడ్ల పైన రైతులు క్యూ కట్టే దుస్థితికి తీసుకు వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం కెసిఆర్ వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం లో కనీసం తట్టెడు మన్ను కూడా పోయలేదని అన్నారు.తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలతో 420 మోసపు హామీలు ఇచ్చి 420 ప్రభుత్వంగా ప్రజల ముందు నిలిచిందని అన్నారు. ముఖ్యంగా రైతుల విషయంలో మరి దారుణంగా తయారైందని 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు రైతు బీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. హుజురాబాద్ గడ్డ ముమ్మాటికి బిఆర్ఎస్ అడ్డా అని ఇక్కడ ఏ ఎన్నిక వచ్చిన బిఆర్ఎస్ గెలుపు తధ్యమని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి లతోపాటు మున్సిపల్ ఎన్నికల్లోను హుజురాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జండా ఎగరవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామారావు, పోరెడ్డి కిషన్ రెడ్డి లతోపాటు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా గౌరవ రక్షణకు అంతర్జాతీయ సంకల్పం

**-అంతర్జాతీయ వ్యభిచార వ్యతిరేక దినోత్సవం -**
**మానవ గౌరవ పోరాటం**
**అక్టోబర్ 5...అంతర్జాతీయ వ్యభిచార వ్యతిరేక దినం**




**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

ప్రతి సంవత్సరం అక్టోబర్ 5న జరుపుకునే అంతర్జాతీయ వ్యభిచార వ్యతిరేక దినోత్సవం మానవ సమాజం లోని ఒక సంక్లిష్టమైన సమస్యను సవివరంగా మన ముందుంచుతుంది. వ్యభిచారం అనేది కేవలం వ్యక్తిగత జీవన విధానం కాదని, అది తరచుగా పేదరికం, నిరక్షరాస్యత, మానవ అక్రమ రవాణా, లింగ అసమానత, సామాజిక దోపిడీ వంటి భయానక మూలాల ఫలితమని ఈ దినం మనకు గుర్తు చేస్తుంది.సమాజంలో అత్యంత బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాన్ని నిలువరించడం, మానవ హక్కులను రక్షించడం, గౌరవప్రదమైన జీవనానికి అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. వ్యభిచారం మానవ హక్కుల ఉల్లంఘన. ముఖ్యంగా మహిళలు,బాలికలు బలవంతపు వ్యభిచారానికి గురై మానసిక,శారీరక, సామాజిక సమస్యలతో బాధపడు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఇలాంటి దుర్వినియోగానికి గురవు తున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం సుమారు నలభై మిలియన్ల మంది ఈ రంగంలో చిక్కుకుని ఉన్నారు.వారిలో ఎనభై శాతం మంది మహిళలు మరియు బాలికలే. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం ఏటా దాదాపు 4.8 మిలియన్ల మంది బలవంతపు లైంగిక దోపిడీకి గురవుతున్నారు. అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా మార్కెట్ విలువ సంవత్సరానికి 150 బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకోవడం ఈ సమస్య యొక్క తీవ్రతను తెలియజేస్తుంది.ఈ సమస్యపై అంతర్జాతీయంగా దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోంది. 1949లో ఐక్యరాజ్యసమితి "ట్రాఫిక్ ఇన్ పర్సన్స్ అండ్ ఎక్స్‌ప్లోయిటేషన్ ఆఫ్ ప్రాస్టిట్యూషన్ ఆఫ్ అదర్స్" ఒప్పందాన్ని ఆమోదించింది. దీని ద్వారా మానవ అక్రమ రవాణా, వ్యభిచార దోపిడీపై నిషేధం విధించ బడింది.1979లో సీఈడీఏడబ్ల్యూద్వారా మహిళలపై వివక్ష అంతం చేయాలని, బలవంతపు వ్యభిచారాన్ని నిర్మూలించాలని మళ్లీ స్పష్టమైన తీర్మానం వెలువడింది. 2000లో పాలెర్మో ప్రోటోకాల్ ద్వారా మానవ అక్రమ రవాణాపై మరింత కఠినమైన చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. అనేక దేశాలు తమ తమ చట్టాలను సవరించుకుని బాధితులను రక్షించడానికి, నేరస్థులను శిక్షించడానికి ప్రయత్నాలు చేశాయి.భారతదేశంలో వ్యభిచారం చట్టబద్ధం కానప్పటికీ పేదరికం, నిరుద్యోగం, సామాజిక అసమానతల వలన వేలాది మంది మహిళలు ఈ రంగంలోకి నెట్టబడు తున్నారు. 1956లో సప్రెషన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ యాక్ట్ అమల్లోకి వచ్చింది. తరువాత దానిని ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్)యాక్ట్‌గా సవరించారు .ఈ చట్టం ప్రకారం మైనర్లను వ్యభిచారంలోకి లాగడం,వ్యభిచార గృహాలు నడపడం,బలవంతపు వ్యభి చారానికి కారణ మవడం నేరాలు. చట్టపరమైన చర్యలతో పాటు బాధిత మహిళలకు పునరావాసం కల్పించడం, విద్యా ఉపాధి అవకాశాలు ఇవ్వడం కోసం అనేక స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నాయి. అయినప్పటికీ చట్టం సరిపోదుబీ సామాజిక అవగాహన, నైతిక విలువలు, స్త్రీ శక్తి సాధికారత సమానంగా అవసరమవుతాయి. వ్యభిచారానికి మూలాలు కేవలం ఆర్థిక సమస్యల్లో మాత్రమే కాకుండా సామాజిక మరియు సాంస్కృతిక నిర్మాణాలలో కూడా దాగి ఉంటాయి.లింగ అసమానత, స్త్రీపై ఆధిపత్య దృక్పథం, విద్యా లోపం వంటి అంశాలు దీనికి మద్దతు నిస్తాయి. సమాజంలోనే దీనిని ప్రోత్సహించే ధోరణులు కూడా ఉన్నాయనే వాస్తవాన్ని నిర్లక్ష్యం చేయలేము. అందుకే ఈ దినోత్సవం సందర్భంగా కేవలం చట్టాలు, పోలీసు చర్యలు సరిపోవుబీ మన ఆలోచనల్లో మార్పు రావాలి, స్త్రీ గౌరవాన్ని గుర్తించే కొత్త సామాజిక విలువలు పెరగాలి.ప్రపంచ సాహిత్యం, సినిమా, కళారూపాలు కూడా ఈ సమస్యను ప్రతిబింబించాయి. వ్యభిచారం బాధితుల వేదన, వారి బలహీనత,సమాజం వారిని ఎలా వేరు చూస్తుందో ఎన్నో రచనల్లో స్పష్టమవుతుంది. భారత దేశంలో కూడా అనేక సినిమాలు,కథలు ఈ అంశాన్ని చర్చించాయి.ఇవి కేవలం కళాత్మక ప్రతిఫలాలు మాత్రమే కాదు, సమాజాన్ని కదిలించే చైతన్య రూపాలు. మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఇదే లక్ష్యంతో చైతన్య యాత్రలు, సమావేశాలు నిర్వహిస్తూ సమాజంలో అవగాహన పెంచడానికి కృషి చేస్తున్నాయి.అంతర్జాతీయ వ్యభిచార వ్యతిరేక దినోత్సవం కేవలం ఒక జ్ఞాపక దినం కాదుబీ ఇది మానవతా సంకల్పం. మహిళా గౌరవం,మానవ హక్కులు, పిల్లల భవిష్యత్తు రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన దినం. సమాజం లోని ప్రతి ఒక్కరూ అవగాహనతో ముందుకు వస్తేనే వ్యభిచారం వంటి దురాచారం నిర్మూలన చెందుతుంది. ఇది వ్యక్తిగతం మాత్రమే కాదు, సమాజం మొత్తం గౌరవం కోసం జరగవలసిన పోరాటం. మానవ గౌరవాన్ని కాపాడుకోవడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన సంకల్పం.

### ముగ్గురు పిల్లలతో

# పోటీ ఉత్త మాటేనా..?

**-ఆశావహుల్లో నిరాశ**
**-బిజేపి చేనేత సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్**



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 4 :** తమ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో అడ్డుగా ఉన్న ముగ్గురు పిల్లల అడ్డంకినీ తొలగించి జీవో ను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రి సీతక్క చెప్పి కాలం గడుస్తున్నా నేటికీ జి. వో జారీ కాకపోవడం బాధాకరమని ఆశావాహుల్లో నిరాశ ను పెంచిందని బిజేపి చేనేత సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్ అన్నారు. శనివారం అయన విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి అడ్డగోలు వాగ్దానాలు చేసిందన్నారు. తీరా వాటిని అమలు అవసరం వచ్చేవరకు ఆ వాగ్దానాన్ని అమలు చేయక మోసాగిస్తోందన్నారు. తమ పార్టీ రాష్ట్రము లో అధికారం లోకి వస్తే వెంటనే ముగ్గురు పిల్లల అడ్డంకి చట్టాన్ని సవరించి జి వో ఇస్తామని ప్రకటించి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా సంవరింపు జి. వో జారీ కాలేదని గణేష్ ఎద్దెవా చేశారు. గతంలో అధికారం లో ఉన్న బి. ఆర్. ఎస్ పార్టీ కొంత వరకు మున్సిపల్ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల్లున్నా పోటీకి అర్హత కల్పించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తానికి ముగ్గురు పిల్లలు అనర్హత చట్టాన్ని సవరిస్తూ జీవో తెస్తామని మాట ఇచ్చి మోసగించిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలను, పోటీ చేయాలని ఆశించే వారిని మోసగించడమే లక్ష్యమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ నైజాన్ని గుర్తించాలని, ప్రజలు, పోటీపడే ఆశావహులను గుర్తించాలని బిజేపి చేనేత సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్ కోరారు. అయన వెంట పత్తిరెడ్డి తిరుపతిరెడ్డి,ముంజాల శేఖర్ గౌడ్, ఒర్రె వేణుగోపాల్, గడ్డం నారాయణ గౌడ్, కే హరిదాస్, ఎస్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జువ్వాడి రత్నాకర్ రావు జయంతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 04 :** దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ దేవాదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 98 వ, జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి లో జువ్వాడి అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులార్పిం చారు.పండ్లు పంపిణి చేశారు. అనంతరం బుగ్గారం నియోజకవర్గ ఎమ్మెల్యే గా, మంత్రిగా రత్నాకర్ రావు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలోమాజీ ఆలయ చైర్మన్ పోడేటిరవి,వెంకటాపురం మాజీ సర్పంచ్ అల్లంశంకరయ్య నాయకులు జువ్వాడి అభిమాని భూపల్లి జాన్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరి ప్రశాంత్,స్తంభంపల్లి ఆలయ చైర్మన్ చింతల రాజయ్య, మేర సూరయ్య లవంగం తిరుపతి, లవంగం సత్తయ్య, కుమ్మరి సత్తయ్య,పాదం మహేష్, సంఘపు భాగ్యచందర్, పొడేటి రాజేందర్, శంకరయ్య ఎరుకల, జక్కుల స్వామి ,లవంగం, రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

